నిజం మా లక్ష్యం.. ప్రజలే మా బలం..
Tel Tel 2022/81794
# వాస్తవ తెలంగాణ
VASTAVA TELANGANA DAILY
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper | vastavatelangana@gmail.com | www.vastavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ
అఫీస్ అడ్రస్ : గుమ్మడిడల గ్రామం & మండలం జిల్లా సంగారెడ్డి
RNI No : TELTEL/2022/81794

C2 TELANGANA CHANNEL
వాస్తవ తెలంగాణ లో
పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
రిపోర్టర్స్ కావలెను
అర్హత 10th / Degree | అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం | తెలంగాణ వ్యాప్తంగా అవకాశం
సంప్రదించవలసిన నెంబర్ : 8499902850
నిజాయతీ కలిగిన వారికి మంచి అవకాశం

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 67 | బుధవారం, 05 ఆగస్టు, 2026 | పేజీలు -4 | వెల : 3/-

# ఇంటర్ బోర్డు రద్దు!

## తెలంగాణలో స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు ఏర్పాటు



### ఒకే గొడుగు కింద స్కూల్, ఇంటర్ విద్య..
### 1971, 1982 విద్యా చట్టాల స్థానంలో కొత్త చట్టం
### 2027–28 విద్యా సంవత్సరం నుంచి అమలుకు సర్కారు కసరత్తు

తెలంగాణ విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అతిపెద్ద నిర్మాణాత్మక సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. దశాబ్దాలుగా విడివిడిగా కొనసాగుతున్న పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలను ఏకీకృతం చేస్తూ 'తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు (TGSEB)' ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం 1971, 1982 నాటి విద్యా చట్టాలను రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం న్యాయశాఖ పరిశీలనలో ఉన్న విలీన ముసాయిదా బిల్లుకు ఆమోదం లభిస్తే, 2027–28 విద్యా సంవత్సరం నుంచి ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే బోర్డు ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ కొనసాగనుంది.

తెలంగాణ విద్యా వ్యవస్థలో ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలను ఏకీకృతం చేస్తూ 'తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు (TGSEB)' పేరుతో ఒకే బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన విలీన ముసాయిదా బిల్లు ప్రస్తుతం న్యాయశాఖ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అన్ని ప్రక్రియలు పూర్తయితే 2027–28 విద్యా సంవత్సరం నుంచి ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే బోర్డు పరిధిలోకి రానున్నాయి. ప్రస్తుతం పాఠశాల విద్య తెలంగాణ విద్యా చట్టం–1982, ఇంటర్మీడియట్ విద్య తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా చట్టం–1971 ప్రకారం కొనసాగుతోంది. ఈ రెండు చట్టాలను రద్దు చేసి, కొత్త చట్టం ద్వారా తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. పాఠశాల, ఇంటర్ విద్యాశాఖలు సంయుక్తంగా ముసాయిదా బిల్లును సిద్ధం చేయగా, సిబ్బంది సర్వీసు నిబంధనలు, సీనియారిటీ తదితర అంశాల్లో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా న్యాయశాఖ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.

### స్వయం ప్రతిపత్తిపై తుది నిర్ణయం

ప్రస్తుతం ఇంటర్మీడియట్ బోర్డు స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా సొంత నిధులతో పనిచేస్తుండగా, పదో తరగతి బోర్డు పూర్తిగా ప్రభుత్వ నిధులపై ఆధారపడి కొనసాగుతోంది. రెండు బోర్డులు విలీనమైన తర్వాత కొత్త బోర్డును స్వయం ప్రతిపత్తి సంస్థగా కొనసాగించాలా లేదా ప్రభుత్వ శాఖ పరిధిలోకి తీసుకురావాలా అనే అంశంపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

### స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి పాలిటెక్నిక్ కళాశాలలు

విద్యా సంస్కరణల్లో భాగంగా రాష్ట్రంలోని 59 ప్రభుత్వ, 53 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (SBTET) నిర్వహిస్తున్న పరీక్షలు, సిలబస్ రూపకల్పన, పరిపాలనా బాధ్యతలను స్కిల్స్ యూనివర్సిటీకి బదిలీ చేయనున్నారు. న్యాయశాఖ ఆమోదం అనంతరం ముసాయిదా బిల్లును రాష్ట్ర మంత్రివర్గం ముందుంచి, తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత 2027–28 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో ఒకే బోర్డు – ఒకే విద్యా పరిపాలనా వ్యవస్థ అమల్లోకి రానుంది.





# చంపేస్తున్న.. చాందీపుర!

## గుజరాత్‌లో వైరస్ కలకలం

- 22 మంది చిన్నారులు మృతి
- మరో 35 మందికి వైరస్ నిర్ధారణ
- రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్
- ఇసుక ఈగల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

గుజరాత్‌లో అరుదైన 'చాందీపుర' వైరస్ వేగంగా వ్యాపిస్తూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రధానంగా 15 ఏళ్లలోపు చిన్నారులనే లక్ష్యంగా చేసుకుంటున్న ఈ వైరస్ కారణంగా ఇప్పటికే 22 మంది మృతి చెందగా, పలువురు చికిత్స పొందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 184 మందికి పైగా అనుమానిత కేసులు నమోదు కాగా, 35 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. మరో 11 నమూనాల పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రఫుల్ పన్సేరియా వెల్లడించారు.

### నిపుణుల పర్యవేక్షణలో చిన్నారులకు చికిత్స

ప్రస్తుతం గాంధీనగర్, సబర్కాంత-హిమ్మత్‌నగర్, పటాన్, రాజ్‌కోట్, భావ్‌నగర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చిన్నారులకు నిపుణుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. వైరస్ నిర్ధారణ అయిన వారిలో పలువురు కోలుకుని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయినప్పటికీ, కొత్త కేసులు నమోదవుతుండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.

### ఇసుక ఈగలతో వైరస్ వ్యాప్తి

ఈ వైరస్ వ్యాప్తికి ఇసుక ఈగలు ప్రధాన కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పశువులున్న ప్రాంతాలు, గ్రామాల్లో విస్తృతంగా క్రిమిసంహారక మందుల పిచికారీ చేపట్టడంతో పాటు మట్టి ఇళ్ల గోడల పగుళ్లను మూసివేయాలని ప్రజలకు సూచిస్తున్నారు. అధిక జ్వరం, వాంతులు, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని, అవసరమైతే వెంటిలేటర్ సదుపాయం ఉన్న ఐసీయూలో చికిత్స అందించాలని ప్రభుత్వం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేసింది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం వైద్య బృందాలను క్షేత్రస్థాయిలో మోహరించింది. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది.

# కొత్త తరహాలో విరుచుకుపడండి

### దళాలను కోరిన అమెరికా సైన్యం
### ఇరాన్‌తో వార్ నేపథ్యంలో యుద్ధ వ్యూహం
### అమెరికా సెంట్రల్ కమాండ్ నుంచి ఆదేశాలు

పశ్చిమాసియాలో తిష్టవేసిన సైన్యానికి.. అమెరికా సెంట్రల్ కమాండ్ కీలక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతున్న నేపథ్యంలో ఆ దేశంపై కొత్త తరహాలో, సంప్రదాయానికి భిన్నంగా విరుచుకుపడాలని సైన్యానికి అమెరికా మిలిటరీ ఆదేశాలు ఇచ్చింది. ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు కొత్త విధానాలు దాడులు చేయాల్సిన అవసరం ఉందని సైన్యానికి సెంట్రల్ కమాండ్ ఈమెయిల్ చేసింది. సెంట్రల్ కమాండ్‌కు చెందిన ఇంటెలిజెన్స్ శాఖ అధునాతన పద్ధతుల్లో ఇరాన్‌పై ఒత్తిడి పెంచాలని భావిస్తున్నది. ఇరాన్‌తో వార్ నేపథ్యంలో యుద్ధ వ్యూహన్ని సమీక్షించాలని సెంట్‌కామ్ ఆలోచిస్తున్నది. అయితే భిన్నంగా ఆలోచించి, ఇన్నోవేటివ్ పద్ధతిలో ముందకు కదిలే చరిత్ర అమెరికా సెంట్రల్ కమాండ్‌కు ఉన్నట్లు సెంట్‌కామ్ ప్రతినిధి కెప్టెన్ తిమోతీ హాకిన్స్ తెలిపారు. ఆపరేషనల్ పర్ఫార్మెన్స్‌లో ఉత్తమంగా రాణించేందుకు సైనికులకు దిశానిర్దేశం చేస్తున్నట్లు అడ్మిరల్ కూపర్ తెలిపారు. ఇరాన్‌పై తాజా దాడికి ప్రిపేరైనట్లు ట్రంప్ ప్రకటన చేయడానికి ముందే సైనికులకు ఈమెయిల్స్ వెళ్లినట్లు తెలిసింది. అయితే సౌదీ అరేబియా చక్రవర్తి మొహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్ జోక్యం చేసుకోవడంతో ఇరాన్‌పై దాడిని అమెరికా వాయిదా వేసినట్లు తెలిసింది.



# 16న అమెరికాకు కేటీఆర్

హైదరాబాద్: ఈ నెల 16న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అమెరికాకు వెళ్లనున్నారు. ఆయన కూతురి ఉన్నత విద్య కోసం అమెరికాకు పంపించడానికి వెళ్తున్నారు. ఈనెల 30 వరకు అంటే 15 రోజులపాటు ఆయన అమెరికాలో పర్యటిస్తారు. ఈనెల31న తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. రోజుకు 18 గంటలు పని చేశానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించింది ఏముందని ప్రశ్నించారు. సర్వే నెంబర్లు చూసి ఇబ్బంది పెట్టడం తప్ప చేసేదేముందని అన్నారు. ఎక్కడ ఏం జరుగుతుందో తమకు అన్నీ తెలుసనీ, సమయం వచ్చినపుడు అన్నీ బయట పెడతామని హెచ్చరించారు. గాజుల రామారం చౌరస్తా లేదా ఎక్కడికి వెళ్లి అడిగినా కేసీఆర్ ప్రభుత్వం బాగుందా... రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాగుందా? అని అడిగితే ఎవరైనా చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్యం ఆదాయంలో వృద్ధి తప్ప అన్ని రంగాల్లో వెనక్కి వెళ్లిందన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టంగా చెప్పారని వివరించారు.

# విద్య–వైద్య రంగాలకే.. తొలి ప్రాధాన్యం

- ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రైవేట్‌కు దీటైన వైద్య సేవలు అందాలి
- రాష్ట్ర మంత్రి సీతక్క
- జిల్లా ఆస్పత్రిలో నూతన సదరం కేంద్రం, యూడీఐడీ భవనం,
- ఆక్సిజన్ ప్లాంట్, నాలుగు ఆపరేషన్ థియేటర్ల ప్రారంభం

**ఉమ్మడి వరంగల్:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అత్యదిక ప్రాధాన్యం ఇస్తూ భారీగా నిధులు కేటాయిస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆమె సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క నూతన సదరం శిబిరం, యూడీఐడీ భవనం, ఆక్సిజన్ ప్లాంట్‌తో పాటు ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ విభాగాలకు సంబంధించిన నాలుగు ఆధునిక ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో జిల్లాలో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించామని తెలిపారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రత్యేక డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

### పనుల వేగవంతానికి చర్యలు

జిల్లాలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ భవనాల పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం జిల్లా ఆస్పత్రి స్థలాభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున మరో ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు దిశగా కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని పేర్కొన్న మంత్రి, ప్రైవేట్ ఆస్పత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ కుటుంబానికి రూ.కోటి బీమా చెక్కు అందజేత



హైదరాబాద్: విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అతని కుటుంబానికి రూ.కోటి బీమా చెక్కును రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. గతంలో మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉన్న చరణ్ ఈగల్ ఫోర్స్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు. ఆయన డ్రగ్స్ ముఠాను పట్టుకోవడానికి మహారాష్ట్ర వెళ్లిన సందర్భంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చరణ్ మరణించారు. ఆయనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా చేసిన ఇన్సురెన్స్‌తో లభించిన రూ.కోటి బీమా చెక్కును డీజీపీ ఆనంద్ అందజేశారు. డీజీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఈగల్ ఫోర్స్‌కు చెందిన ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు.

# మున్సిపల్ కార్మికులపై పని తగ్గించండి.. కొత్తవారికి అవకాశం కల్పించండి.. అక్కాల సురేష్..



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ మంగళవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి కి, అలాగే ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్  వాణి రెడ్డి కి మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల్లో సిబ్బంది సంఖ్యను పెంచాలని కోరుతూ వినతిపత్రం సమర్పించాము.ప్రస్తుతం ఉన్న ఉద్యోగులపై అధిక పనిభారం పడుతోంది. తగిన సంఖ్యలో కొత్త ఉద్యోగులను నియమిస్తే ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిపై ఒత్తిడి తగ్గడమే కాకుండా, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు మరియు సమస్యలను వేగంగా పరిష్కరించే అవకాశం ఉంటుంది.ప్రజలకు మెరుగైన, వేగవంతమైన మరియు పారదర్శకమైన మున్సిపల్ సేవలు అందించాలంటే అన్ని విభాగాల్లో అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరుతున్నాము అని అక్కల సురేష్ కుమార్ సామాజిక కార్యకర్త తెలిపారు.

# సాయి కృష్ణ ఎంక్లేవ్ కరెంటు కష్టాలకు ముగింపు



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ లోని సాయి కృష్ణ ఎంక్లేవ్ కాలనీని బొంతు శ్రీదేవి యాదవ్ సందర్శించారు పర్యటనలో ముఖ్యాంశాలు: కాలనీవాసులు కాలనీలో ఉన్న సమస్యలు మరియు పెండింగ్‌లో ఉన్న పనుల గురించి వివరంగా బొంతు శ్రీదేవి యాదవ్ కి వివరించారు.బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ:కాలనీలో 160 కె వి ట్రాన్స్ఫార్మర్ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని, ఒక వారంలో ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి వస్తుందని కాలనీవాసులకు తెలియజేశారు.   మిగతా పెండింగ్ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తున్న లిబొంతు శ్రీదేవి యాదవ్ చొరవను కాలనీవాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు అధ్యక్షులు శంకర్ నాయక్,సెక్రటేటరీ శంకర్, నారెడ్డి తిరుపతి రెడ్డి ,హంసా రావు,మురళి,అగేష్ గౌడ్,రాజు,మోహన్ రాజు,శ్రీను,శంకర్ రెడ్డి,సూర్య,వెంకటేష్ తదితరులు మరియు  కాలనీ సలహాదారుడు ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి  కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసుల పోచయ్య గౌడ్, చెర్లపల్లి డివిజన్ ఉమ్మడి మాజి అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, బాల్ నర్సింహ,గోపాల్,శ్రీను,భాను నేత తదితరులు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త పోలీసులకు లొంగిపోయిన నిందితుడు...



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** భార్యను కట్టుకున్న భర్త దారుణంగా హత్య చేసి సంఘటన సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలంలోని ఇరక్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున జరిగిన దారుణ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త ముల్తాన్ తన భార్య ఇర్ఫాన (32)ను ఇంటి నుంచి మౌలాలి దర్గా ప్రాంతానికి తీసుకెళ్లి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహం మౌలాలి దర్గా ప్రాంతంలో లభ్యమైంది. మృతురాలికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలతో కలిపి ముగ్గురు పిల్లలు ఉన్నారు.హత్య అనంతరం ఉదయం సుమారు 5 గంటలకు నిందితుడు నాగల్‌గిద్ద పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తానే తన భార్యను హత్య చేసినట్లు పోలీసులకు తెలిపి లొంగిపోయాడు. సమాచారం అందుకున్న నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, నాగల్‌గిద్ద ఏఎస్ఐ రవీందర్ తదితర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పలు సమస్యల పై వచ్చిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజల నుండి వినతులను స్వీకరించిన పరమేశ్వర్ రెడ్డి...




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి  ఈరోజు నియోజకవర్గ పరిధిలో పలువురు ప్రజలు సామాజిక మరియు ప్రజా సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను పరమేశ్వర్ రెడ్డి కి వారి నివాసంలో అందజేశారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతులను పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# కుషాయిగూడ బస్ స్టాప్ సమస్యల పరిష్కారానికి కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లకు వినతి

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, ట్రాఫిక్ పోలీసుల అక్రమ చలాన్లపై ప్రజల్లో నెలకొన్న ఆందోళన, అలాగే రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్ల వల్ల బస్సుల రాకపోకలకు ఏర్పడుతున్న తీవ్ర ఇబ్బందుల నేపథ్యంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నేడు కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ భాస్కర్ రెడ్డి కి మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ని కలిసి వారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కుషాయిగూడలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్ల కారణంగా ప్రజలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, ఉద్యోగులు, ముఖ్యంగా వర్తకు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అలాగే ట్రాఫిక్ చలాన్ల అమలులో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను కూడా వివరించడం జరిగింది.




దీనిపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మల్లేష్ సానుకూలంగా స్పందించి, సమస్యను పూర్తిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ అంశాన్ని ట్రాఫిక్ ఏసీపీదృష్టికి, అలాగే ట్రాఫిక్ డీసీపీ  దృష్టికి తీసుకెళ్లి, సమస్యను సమగ్రంగా వివరించి, వీలైనంత త్వరగా పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. కుషాయిగూడ ప్రజల ఇబ్బందులను గుర్తించి సానుకూలంగా స్పందించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి కి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ లకి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులు త్వరితగతిన శాశ్వత పరిష్కారం అందించాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.  ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, రేగొండ వెంకటేశ్వర్లు, పండాల గణేష్ గౌడ్, బ్రహ్మ చారి, నాలచెరువుల జనార్ధన్, పిట్టల రాజు ముదిరాజ్, చినంగిని దయానంద్, రమేష్ చౌదరి, నాగరాజు, సకరామ్ చౌదరి, కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వివిధ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన ఎంఈవో  శంకర్

## విద్యార్థులలో చదవడం, రాయడం గణిత నైపుణ్యాలు పెంపొందించాలని సూచన



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండల విద్యాధికారి  ఎన్. శంకర్  మంగళవారం నిజాంపూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారుఈ క్రమంలో  నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల, కొల్కూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, కోల్కూర్ ప్రాథమిక పాఠశాల లను పరిశీలించారు పాఠశాలల్లో ఉపాధ్యాయుల తరగతి గది బోధన లైబ్రరీ తరగతి గదుల పరిస్థితి తరగతి బోధన పరికరాలు విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్  మాట్లాడుతూ, విద్యార్థులు తెలుగు,ఇంగ్లీషులో చదవడం, రాయడం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలు సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.  విద్యార్థులతో  వర్క్ బుక్స్ పనిని ఎప్పటికప్పుడు పూర్తి చేయించి సంతకం చేయాలని  ఆదేశించారుఅలాగే మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు తప్పనిసరిగా గుడ్లు మరియు రాగి జావ అందించాలని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు  రామకృష్ణ,స్వర్ణలత,హెప్సిబా  పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగారం బాలికలతో వైద్యురాలి ముఖాముఖి కార్యక్రమం..




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ మంగళవారం పాఠశాలలో బాలికల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు యుక్తవయస్సులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ దీప్తి దండమూడి (గైనకాలజిస్ట్ ఌ లాపరోస్కోపిక్ సర్జన్, శ్రావణి హాస్పిటల్, మాదాపూర్) బాలికలతో ముఖాముఖిగా మాట్లాడి, వారి ఆరోగ్య సంబంధిత సందేహాలను నివృత్తి చేశారు. సమతుల్య ఆహారం, రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సి. రాములు  మాట్లాడుతూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు బాలికల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థినులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని, అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు టి.ఎన్. రాజ్యలక్ష్మి, శ్రీదేవి, ఎ. సంధ్య, బి. సంధ్య, అర్చన, సరిథ, గాయత్రి, సుమతి, రామసత్యశ్రీ, కమల, పద్మ, వరమ్మ, కౌసల్య, సంజయ్ రాణి  ఆరోగ్య శాఖ సిబ్బంది, డాక్టర్ సుమన్ కుమారి వీణ, ఆర్ఎస్ హాస్పిటల్, మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరిగా ప్రధానోపాధ్యాయులు డాక్టర్ దీప్తి దండమూడి గారికి కృతజ్ఞతలు తెలియజేసి, బాలికల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లామూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.......** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని నియోజకవర్గ తొలి శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన వినతిపత్రాలను మాజీ ఎమ్మెల్యేకు అందజేశారు. అలాగే పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందించి, కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ప్రజలు వినిపించిన సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ ఓపికగా విని, వాటి పరిష్కారంపై సానుకూలంగా స్పందించారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన కొన్ని సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టగా, మిగిలిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే నా ధ్యేయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

### మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



**మేడ్చల్, వాస్తవ తెలంగాణా న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ మాట్లాడటం సరికాదని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంజనీరింగ్ విద్యార్థుల గురించి నిండు సభలో కేసీఆర్ మాట్లాడింది మర్చిపోయావా కేటీఆర్, 370 ఇంజనీరింగ్ విద్యాసంస్థలు అవసరమా అన్నది కేసీఆర్ కాదా, ఇంజనీరింగ్ స్టూడెంట్స్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు పెట్టుకుంటున్నారు అని అవహేళన చేసింది కేసీఆర్ కాదా ఇంజినీరింగ్ వ్యవస్థ, విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను ముందుగా గుర్తు చేసుకోవాలి యువతను,విద్యార్థులను మోసం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో ఇప్పటికే దాదాపు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు,స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే. సంగ్రామ సభలు ప్రెస్‌మీట్లు పేరుతో యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కేటీఆర్ మానుకోవాలి.మీరు ఇలాగే చేస్తే ప్రజలు మరోసారి మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిస్తున్నామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు.

# జై రామ్ నగర్‌లో ప్రజా సేవలు -- అభివృద్ధి పనులపై భరత్ సింహారెడ్డి సమీక్ష



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి జై రామ్ నగర్‌లో చేపట్టిన పలు ప్రజా సేవా, అభివృద్ధి కార్యక్రమాలను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి మంగళవారం పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఐజఖా) అవగాహన కార్యక్రమాన్ని సందర్శించి, ఇండియా పోస్ట్ ద్వారా అందిస్తున్న పోస్టల్ సేవింగ్స్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, ఆధార్, పాస్‌పోర్ట్, బీమా సేవలతో పాటు పోస్ట్ ఆఫీస్ ఖాతాల ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ఆర్థిక సేవలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించే విధానాన్ని పరిశీలించారు. ప్రతి కుటుంబం ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఈటల రాజేందర్ ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరైన నూతన బోర్ పాయింట్ ఏర్పాటుకు సంబంధించి అధికారులతో, కాలనీ ప్రతినిధులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా ఉండే ప్రదేశంలో బోర్ పాయింట్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తప్పనిసరిగా నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి అర్హుడూ ఓటు హక్కుకు దూరం కాకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా చేరేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని భరత్ సింహారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# పార్టీకి తీరని లోటుగా కామ్రేడ్ సంతోష్ మృతి

### గుబురు గుట్ట శాఖ సహాయ కార్యదర్శికి సిపిఐ నాయకుల ఘన నివాళి
### పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన యువ నాయకుడిని కోల్పోయామని ఆవేదన
### కుటుంబానికి అండగా ఉంటామని సిపిఐ నాయకుల భరోసా



**జగద్గిరిగుట్ట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** గుబురు గుట్ట సిపిఐ శాఖ సహాయ కార్యదర్శి, యువజన నాయకుడు కామ్రేడ్ సంతోష్ అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర విషాదకరమని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కామ్రేడ్ సంతోష్ విశేష కృషి చేశారని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, విధేయ కార్యకర్తగా ప్రజల మధ్య సేవలందించిన యువ నాయకుడి అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సంతోష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని సిపిఐ నాయకులు హామీ ఇచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ మరింత బలోపేతం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్, జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యేసు రత్నం, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు రాములు, హరినాథ్ రావు, ప్రజానాట్య మండలి గౌరవాధ్యక్షుడు ప్రవీణ్, అధ్యక్షుడు బాబు, శాఖ కార్యదర్శులు కొండయ్య, వెంకటేష్, సిపిఐ నాయకులు ఇమామ్, యాదగిరి, వెంకటేష్, అరవింద్, శ్రీకాంత్, జంబు తదితరులు పాల్గొని కామ్రేడ్ సంతోష్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# పొంగిపొర్లుతున్న పోచారం భారీ వర్షాలతో పెరిగిన వరద ప్రవాహం



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్--కామారెడ్డి జిల్లాల సరిహద్దులోని పోచారం ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో వరదనీరు భారీగా చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం పెరిగి జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు నుంచి దిగువకు నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదల శాఖ అధికారులు సూచించారు.ప్రాజెక్టు పొంగిపొర్లుతున్న దృశ్యాలను చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశముండటంతో హవెలిఘనపూర్ పోలీసులు ప్రాజెక్టు వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లోకి ఎవరూ వెళ్లకుండా చర్యలు చేపట్టారు.భారీ వరదతో పోచారం ప్రాజెక్టు ఆహ్లాదకరంగా మారి ప్రకృతి అందాలను వెదజల్లుతోంది. ఉప్పొంగి ప్రవహిస్తున్న జలధారలు స్థానికులు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే సెల్ఫీలు, ఫొటోల కోసం నీటికి సమీపంలోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు.


# డిగ్రీలో చేరని విద్యార్థులకు చివరి అవకాశం

- ఆగస్టు 6 నుంచి 'దోస్త్' స్పెషల్ డ్రైవ్..
- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్.



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** డిగ్రీ కళాశాలల్లో ఇప్పటివరకు ప్రవేశాలు పొందని విద్యార్థులకు దోస్త్ స్పెషల్ డ్రైవ్ ద్వారా మరో అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 6 నుంచి 11వ తేదీ వరకు విద్యార్థులు దోస్త్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు ఆగస్టు 12వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న విద్యార్థులకు ఆగస్టు 14న సీట్ల కేటాయింపు (సీట్ అలాట్‌మెంట్) జరుగుతుందని తెలిపారు.సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 14 నుంచి 18వ తేదీలోపు సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని, అనంతరం ఆగస్టు 17, 18 తేదీల్లో సంబంధిత కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.ఇప్పటికే దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు తమ పాత ఐడీ నంబర్‌తోనే లాగిన్ అయి ప్రక్రియ కొనసాగించవచ్చని తెలిపారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయని వారు రూ.400 రుసుము చెల్లించి మీ సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు.ఇప్పటికే సీటును కన్ఫర్మ్ చేసుకున్న విద్యార్థులు ఈ స్పెషల్ డ్రైవ్‌కు అర్హులు కాదని స్పష్టం చేశారు. సీటు పొందే అవకాశాలను పెంచుకోవడానికి విద్యార్థులు వీలైనన్ని ఎక్కువ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని ప్రొఫెసర్ హుస్సేన్ సూచించారు.

# కొంపల్లిలో కొత్త "యు-టర్న్" పరిశీలన అధికారులకు మేడ్చల్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి సూచనలు




**కొంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.:** నిత్యం రద్దీగా ఉండే నేషనల్ హైవే రహదారి కొంపల్లిలోని క్రోమా వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన యు-టర్న్ ప్రాంతాన్ని మేడ్చల్ జోన్ ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా యు-టర్న్ వద్ద వాహనాల రాకపోకలను, మలుపు తీసుకుంటున్న తీరును డీసీపీ నిశితంగా పరిశీలించారు. ప్రధాన రహదారిపై వాహనదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రయాణం వేగంగా, సురక్షితంగా సాగేలా పలు మార్పులు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళవారం హవేలీఘనాపూర్ మండలంలోని పోచారం అభయారణ్యాన్ని సందర్శించిన ఆయన, పోచారం ప్రాజెక్టులో కొనసాగుతున్న వరద ఉధృతిని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రకృతిని సంరక్షిస్తేనే మానవ జీవితానికి సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. జీవవైవిధ్యం మానవ మనుగడకు ప్రాణాధారమని అన్నారు. అనంతరం ప్రాజెక్టు వద్ద వరద పరిస్థితులను పరిశీలించి అక్కడి సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక,మెదక్ డిఎస్పి. ప్రసన్నకుమార్, టౌన్ సిఐ మహేష్,ఆర్ఐ సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల పండుగ జాతర మహోత్సవంలో పాలుగోన్నా దేశ్ పాండే



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివాపేట్ పట్టణం సిద్దాపూర్ కాలనీలో నిర్వహించిన మన సంస్కృతికి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగ జాతర లో పాలుగోన్నా తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే ఈ కార్యక్రమం లో ఓదెల మాణిక్యరావు కావ్య శ్రీనివాస్ శ్రీశైలం యాదవ్ ప్రవీణ్ యాదవ్ కృష్ణ వంశీ శంకర్ సురేష్ ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి సంద్రంగా మెదక్..

# బోనాల వేడుకల్లో సందడి..

**అరకటికె సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నల్లపోచమ్మ తల్లి బోనాలు. యువకులతో కలిసి స్టెప్పులేసి సందడి చేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** ఆషాఢ బోనాల ఉత్సవాలతో మెదక్ పట్టణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. అరకటికె సంఘం ఆధ్వర్యంలో శ్రీమాత నల్లపోచమ్మ తల్లికి అత్యంత వైభవంగా బోనాల మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి బోనమెత్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లపోచమ్మ తల్లి కరుణాకటాక్షాలతో మెదక్ ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. బోనాల ఊరేగింపులో డప్పుల మోతలు, భక్తుల జైజైధ్వానాల మధ్య కంఠరెడ్డి తిరుపతిరెడ్డి యువకులతో కలిసి ఉత్సాహంగా స్టెప్పులేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయనతో కలిసి యువకులు నృత్యాలు చేయడంతో వేడుకలు మరింత ఉత్సాహభరితంగా మారాయి. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించగా, అమ్మవారి నామస్మరణతో మెదక్ పట్టణమంతా భక్తిమయ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అరకటికె సంఘం సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, జుబేర్ అహ్మద్, దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్యరెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, నాయకులు చంద్రమోహన్ గౌడ్, కిరణ్, జగదీష్, సతీష్ రావు, వేణు, రవి, ప్రభు గౌడ్, నవీన్, శ్రీనివాస్, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..

# నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాం

**-శంభీపూర్ కార్యాలయంలో బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజలు**
**-నియోజకవర్గ సమస్యలను ఉన్నత నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ**
**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహకారంతో పరిష్కారానికి కృషి**
**-కాలనీల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండా అని స్పష్టం**
**-బోనాల ఉత్సవాలు, శుభకార్యాలకు హాజరుకావాలని ఆహ్వానించిన స్థానికులు**
**-ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా నిరంతర సేవలందిస్తామని వ్యాఖ్య**




**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో ఉన్న ఆయన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యను ఓర్పుగా విన్న శంభీపూర్ క్రిష్ణ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి, వారి సహాయ సహకారాలతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలందించడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. అదేవిధంగా, నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న పలు శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు, బోనాల ఉత్సవాలకు తప్పకుండా హాజరుకావాలని స్థానికులు శంభీపూర్ క్రిష్ణను ఆహ్వానించారు.

ప్రజలతో నిరంతర అనుబంధాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

# విద్యుత్ లీకేజీతో యువకుడి మృతి

**బాలానగర్ టీ-జంక్షన్ వద్ద అర్ధరాత్రి విషాదం**
**చెరకు రసం దుకాణం వద్ద విద్యుత్ లీకేజీ గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు**
**మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించిన పోలీసులు**
**మృతుడి వయస్సు 28--30 సంవత్సరాల మధ్యగా అంచనా**
**మృతుడి వివరాలు తెలిసిన వారు బాలానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి**


**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీ-జంక్షన్ వద్ద సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో 28 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. సమీపంలోని శ్రీ మల్లికార్జున షుగర్‌కేన్ జ్యూస్ షాప్ వద్ద విద్యుత్ లీకేజీ కారణంగా యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు ప్రాథమికంగా గుర్తించారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి చెరకు రసం దుకాణంలోని విద్యుత్ కనెక్షన్‌లో లీకేజీ ఉన్నట్లు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి గుర్తింపునకు పోలీసులు చర్యలు చేపట్టారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతన్ని గుర్తించగలిగిన వారు వెంటనే బాలానగర్ పోలీసులను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ఇచ్చారు: బాలానగర్ పోలీస్ స్టేషన్: 8712663209, ఎస్ఐ వినోద్: 8712663202, ఎస్‌హెచ్‌ఓ, బాలానగర్: 8712663200.



# ప్రజల ఆరోగ్య భద్రతే ధ్యేయం.. నిరుపేదలకు

# అండగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**సీఎం సహాయనిధి ద్వారా రూ.2 లక్షల ఎల్‌ఓసీ పత్రం అందజేత**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నిరంతరం కృషి చేస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జీడిమెట్ల డివిజన్‌కు చెందిన నిరుపేద దరఖాస్తుదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను మంగళవారం చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా 132 జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డకు చెందిన అన్నబోయిన శాంత (భర్త: స్వర్గీయ మల్లేష్)కు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2,00,000 విలువైన ఎల్ఓసీ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా సహాయం అందేలా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమమే ఆయన ప్రజాసేవకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, రాకేష్ జాలిగం, చంద్రశేఖర్ రెడ్డి, జయం చారి, డీజే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువతపై ఉంది వ్యసనాలకు

# దూరంగా ఉండాలి బి. కె అన్నపూర్ణ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట కేజీబీవీ పాఠశాలలో డి ఎడిక్షన్ కార్యక్రమంలో సంగారెడ్డి బ్రహ్మకుమారీస్ కేంద్రం నిర్వాహకురాలు బీకే అన్నపూర్ణ బాల్యదశ నుండి వ్యసనాలకు దూరంగా ఉండాలని దేశ భవిష్యత్తు యువత పై ఉందని ఆమె తెలిపారు.కేంద్ర ప్రభుత్వం సామాజిక సంస్థలు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో బర్మకుమారి సంస్థలు యువతకు డిడక్షన్ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆల్కహాల్ స్మోకింగ్ గంజాయి సెల్ఫోన్ చెడు అలవాట్లు చెడుగా ఆలోచించడం వంటి ఎన్నో శారీరక మానసిక సమస్యల యువత సమాజానికి దూరంగా ఉంటున్నారని తెలిపారు. యువత ఆటలు, సమాజసేవ, యోగ,మెడిటేషన్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆమె అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి సమాజానికి సేవలందించాలని విశ్రాంత మండల విద్యాధికారి, న్యాయవాది డి అంజయ్య తెలిపారువిద్యార్థులచే వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించాఈకార్యక్రమంలో కేజీబీవీ ప్రత్తేకాధికారి జే లలిత, చాముండేశ్వరి, ఉపాధ్యులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794